


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 28 జూన్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 10


## జిల్లాకు బాసటగా..

# బిల్ గేట్స్ ఫౌండేషన్


### గ్రామీణ ప్రాంత ప్రజల పౌష్టికాహారం మెరుగుపరిచేందుకు సహకారం

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:

జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజల పౌష్టికాహారం మెరుగుపరిచేందుకు ఐఎస్ బి, బిల్ గేట్స్ ఫౌండేషన్స్ బాసటగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎనాక్ట్స్ ప్రాజెక్ట్ (ఎనేబుల్ అగ్రికల్చర్ న్యూట్రిషన్ కన్వర్జెన్స్ త్రు టెక్నికల్ సపోర్ట్)లో భాగంగా భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ భాగస్వామ్యంతో జిల్లాలో పౌష్టికాహారం లోపం ఉన్న వారిని గుర్తించి పౌష్టికాహారం పెంపొందించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్యర్యంలో గురువారం ఆన్లైన్ జూమ్ సమావేశం జరిగింది. జూమ్ సమావేశం లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఐఎస్బి వారి ఆధ్వర్యంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలోని పౌష్టికాహార లోపంతో ఉన్న మహిళలకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు ఎనాక్ట్స్ ప్రాజెక్ట్ ద్వారా ఆకాంక్షిత జిల్లాలో భాగంగా మొదటగా చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు మండలాలలో అమలుచేసి తర్వాత జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు ఒప్పందం ...మిగతా 2పేజీలో



# స్థానిక సంస్థలకు కష్టాలు



## కాసుల కోసం పవన్‌పైనే ఆశలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

స్థానిక సంస్థల అభివృద్ధిలో 15వ ఆర్థిక సంఘం నిధులే కీలకం. ఈ నిధులతోనే పల్లెల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు తదితర నిర్వహణ పనులు చేపడుతుంటారు. ప్రతి ఆరు నెలలకు ఒక విడత మంజూరు కావాల్సిన ఆర్థిక సంఘం నిధులు గడువు ముగిసి మూడు నెలలు అవుతున్నా ఇంతవరకు అందలేదు. అభివృద్ధి పనులతోపాటు నిర్వహణకు నిధులు లేక జిల్లా పరిషత్, మండల పరిషత్లు, పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. వీటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మొదట ఆర్భాటం చేసి పంచాయితీలను బలోపేతం చేస్తామని చెప్పినా ఆచరణలో అమలు కావడం లేదు. నిధులు విడుదల కావడం లేదు. గత ప్రభుత్వంలో లాగానే యథారాజా తథా ప్రజా అన్నట్లు సాగుతున్నాయి స్థానిక సంస్థలు.

గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు విడతలుగా ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. చిన్న, చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు పెద్దగా ఉండవు గనుక ఆర్థిక సంఘం నిధులే వాటికి ఆధారం. గతంలో జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరవతుండగా, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో మాత్రం జనాభాతో నిమిత్తం లేకుండా కేంద్రం నిధులను మంజూరు చేస్తోంది. ఇందులో బాగంగా ఒక్కో విడతకు జిల్లాకు రూ.30-40 కోట్ల మేర నిధులు వస్తుంటాయి. ఈ నిధులను ఒక్కో విడతో మైనర్ పంచాయతీలకు రూ.2 లక్షల నుంచి, మేజర్ పంచాయతీలకు రూ.25 లక్షల వరకు నేరుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాలకే జమ అవుతుంటాయి. అలాగే మండల పరిషత్లు, జిల్లా పరిషత్లకు ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయి. దీంతో సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ వస్తున్నారు. అయితే మిగతా 2పేజీలో

- పంచాయితీలకు విడుదల కాని 15వ ఆర్థిక సంఘం నిధులు
- గత ఆర్థిక సంవత్సరం నిధులు రూ.57.34 కోట్లే గతి
- గత నిధుల్లోనూ కోతపెట్టిన పంచాయితీ అధికారులు
- నిధులు లేక ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు
- పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై చేతులెత్తేసిన సర్పంచ్‌లు
- పవన్ దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నం
- త్వరలో విడుదల అవుతాయంటున్న జిల్లా అధికారులు

## ఎలక్ట్రానిక్ స్కూటీ పేలి ..

# మహిళ దుర్మరణం


2లో

## జిఎన్ఎస్ఎస్ కాలువ పనులకు...

# భూమి పూజ

### జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి భూపేష్ రెడ్డి


6లో

## పారిశుధ్యంపై ప్రత్యేక

# దృష్టి సారిస్తాం

### సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం

### జడ్పీ సీఇఓ ఓబులమ్మ


4లో

# స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తే అడ్డుకుంటాం

**సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ హెచ్చరిక**




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రహ్మంగారి మఠం మండలంలో శుక్రవారం పాతూరు, అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్‌లోని ప్రతి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించి స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, సుబ్బమ్మ, అజయ్, కార్యకర్తలు అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

# పూరి రథయాత్ర సందర్భంగా రిమ్స్‌లో అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా రిమ్స్ హాస్పిటల్ నందు రోగుల సహాయకులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయికిరణ్ రాజు మాట్లాడుతూ ఏటా పూరి జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నట్టు చెప్పారు. అలాగే ప్రతి శనివారం క్రమం తప్పకుండా రిమ్స్ ఆస్పత్రిలో రోగులకు, వారి సహాయకులకు అన్నదానం చేస్తున్నట్టు తెలిపారు. నోరులేని మూగజీవాలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఫలాలు, కూరగాయలు, త్రాగునీరు కూడా అందిస్తున్నామని వివరించారు. తమ సామాజిక సేవా కార్యక్రమాలకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు సహకరిస్తే సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కార్తీక్, ధరణి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి వద్దకు వచ్చే రిక్షాలో చెత్త వేయండి

**ఎంపీడీవో రామకృష్ణ**




**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అన్ని గ్రామాలలోని ప్రజలు మీ ఇంటి వద్దకు వచ్చే రిక్షాలలో మీ ఇంటిలో ఉద్చే చెత్త, ఎక్కడబడితే అక్కడ వేయకుండా రిక్షాలో వేయాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే రిక్షా పంచాయతీ సిబ్బందితో కలిసి ఎంపీడీవో రామకృష్ణ ప్రజల వద్దకు వెళ్లి చెత్త ఎక్కడపడితే అక్కడ పడకుండా మీ ఇంటి వద్దకు వచ్చే రిక్షాలోనే వేయాలని తేలిపారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తే వాటి వలన అంటు రోగాలు వస్తాయని ప్రతి ఒక్కరూ రిక్షాలో వేస్తే చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాల వద్ద వేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, త్రాగునీటినీ వృధా చేయరాదని, మీ ఇంటి సమీపంలో నీటిని నిల్వ ఉంచరాదని, ఎంపీడీవో ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేంద్ర రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ ఏడాది మార్చిలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాల్సి ఉండగా, జూన్ నెల ముగుస్తున్నా ఖాతాలకు నగదు జమకాలేదు. వాస్తవానికి, వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లు తీవ్రంగా నష్టపోయిన గ్రామ పంచాయతీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాస్త ఊపిరి పోశారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరం రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లో జమ చేయించారు. కడప జిల్లాలోని 557 పంచాయతీలకు రూ. 65 కోట్ల 74 లక్షలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 57.34 కోట్లు విడుదల చేయించారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం, రక్షిత తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే కడప జిల్లాపంచాయతీ శాఖ అధికారులు అప్పట్లో నిధుల పెట్టారు. ఈఈఎస్ఎల్ ఎస్ఈడీ లైట్ల నిర్వహణ పేరుతో 20శాతం నిధులను రాబట్టినట్లు తెలుస్తోంది. ఇందులో కూడా అనుకూల సర్పంచులకు 10 శాతం, ఇతరులకు 20 కోత విధించారు. బలవంతంగా నిధులను వెనక్కి తీసుకుంటున్నట్లు సమాచారం. ఆ మొత్తాన్ని సర్పంచులు ముందస్తుగా చెల్లిస్తేనే ఆయా గ్రామ పంచాయతీకి సంబంధించిన బిల్లులు ఆమోదిస్తామని అధికారులు బెదిరింపు ధోరణితో వ్యవహరించినట్లు సర్పంచ్‌లు తెలిపారు. ఇలా జిల్లాలో రూ.3.50 కోట్ల వరకు వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేశానని జిల్లా పంచాయతీ ఉన్నతాధికారి ఒకరు బహిరంగంగా చెప్పుకుంటూ కఠిన వైఖరితో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరహా వసూళ్లు ఒక కడప జిల్లాలో మాత్రమే జరిగాయి. ఇక నుంచి రెగ్యులర్‌గా క్రమం తప్పకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతాయని సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు భావించారు. కానీ ఆశలు అడియాశలుగా మారాయి. తిరిగి నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. 2005 మార్చిలో విడుదల కావలసిన నిధులకు బ్రేక్‌పడింది. ఇంత వరకు నిధులు ఊసేలేదు. నేడూ..రేపూ అంటూ కాలయాపన జరుగుతోంది. ఒక్క గ్రామ పంచాయితీకి అన్ని పద్దులు కలిపి రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు నిధులు విడుదల కావలసి ఉన్నట్లు తెలుస్తోంది.

**పవన్ పైనే సర్పంచుల ఆశలు..**

గత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో పారిశుద్ధ్యం, రక్షిత నీటి సరఫరా, సిబ్బంది జీతభత్యాలు, ఇతర పనుల అభివృద్ధికి సరిపోయిందని సర్పంచులు చెబుతున్నారు. 2005 ఆర్థిక సంవత్సరంలో కూడా నిధులు రెగ్యులర్‌గా విడుదల అవుతాయని స్థానిక సంస్థల ప్రతినిధులు ఆశించారు. కానీ ఫలితం లేకపోయింది. మార్చి నుంచి ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదు. అదేవిధంగా గతంలో చేసిన రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ, గ్రామాల్లో పారిశుధ్యం వంటి పనులకు సర్పంచ్‌లు తమ సొంత నిధులు వెచ్చించారు. నిధులు వస్తే జమ చేసుకోవచ్చని భావించారు. కానీ వారి ఆశ ఫలించలేదు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన నిధులే పూర్తిస్థాయిలో విడుదల కాలేదు. అదేవిధంగా సీనరేజీతో వివిధ పద్దుల కింద అందాల్సిన నిధులు కూడా విడుదల కాకపోవడంతో స్థానిక సంస్థల ప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు సకాలంలో విడుదల చేయాలని స్థానిక సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

**నిధులు లేక ఇబ్బందులు..**

గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘంతో పాటు ఇతర నిధులు విడుదల కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి మాత్రమే స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేశారు. తరువాత ఎటువంటి నిధులు అందలేదు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి అగిపోయింది. పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీటి సరఫరాకు సొంత నిధులు ఖర్చుచేయాల్సి వస్తోంది. ఇప్పటికే తాము ఖర్చుచేసిన బిల్లులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయితీలకు సకాలంలో నిధులు విడుదల చేస్తేనే గ్రామసీమలు అభివృద్ధి చెందుతాయి.

**- పగిడాల శివరామిరెడ్డి, సర్పంచ్**
**రావులపల్లి, ఖాజీపేట మండలం**

# జిల్లాకు బాసటగా.. బిల్ గేట్స్ ఫౌండేషన్

**(మొదటి పేజీ తరువాయి)**


కుదిరిందన్నారు. గ్రామీణ కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి పోషక అంశాలపై భారతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సహకారంతో జిల్లాలో అధ్యయనం చేయనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఎనాక్ట్స్ ప్రాజెక్టులో సాంకేతిక మద్దతు ద్వారా పోషకార లోపం ఉన్న కుటుంబాలలోని మహిళలు పిల్లలపై దృష్టి సారించి జిల్లాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారందరికీ పౌష్టికాహారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పౌష్టికాహార, ప్రోటీన్ ఆహార పదార్థాలను కొనలేని స్థితిలో చాలామంది ప్రజలు ఉన్నారని వారందరికీ అందుబాటులో సరసమైన ధరల్లో పౌష్టికాహారం బహుళ రంగ మార్కెట్ల ద్వారా ప్రజలకు అందించడానికి ఈ సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం, వివిధ మార్కెట్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ను అందుబాటులోకి తీసుకురావడం వంటి వాటిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పోషకాహారాన్ని అందించడానికి డిజిటల్ ఈ వోచర్లను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డిజిటల్ ఓచర్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ను బయట మార్కెట్లో తక్కువ ధరకే పొందవచ్చునని తెలిపారు. అలాగే ప్రతిరోజు పాలు, గుడ్లు తీసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహనను పెంచడం జరుగుతుందన్నారు.

అలాగే సేంద్రియ పద్ధతిలో పంట ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రాయలసీమ జిల్లాలలో కడప జిల్లాను లీడింగ్ హార్టికల్చర్ హబ్ గా మార్చడంలో బాగంగా ఐ ఎస్బి సర్వే ను ఉపయోగించుకొని ఉద్యాన శాఖ, ఐఎస్బి సమన్వయంతో పోషక విలువలు అధికంగా ఉండే పండ్ల తోటలపై దృష్టి సారించి న్యూట్రీషన్ ఆహార పదార్థాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎలక్ట్రానిక్ స్కూటీ పేలి .. మహిళ దుర్మరణం


**పోట్లదుర్తిలో చోటుచేసుకున్న విషాద సంఘటన**
**ఎలక్ట్రానిక్ స్కూటీ ఛార్జింగ్ ఎక్కుతుండగా పేలిన స్కూటీ**
**మంటలు వ్యాపించి కాలిపోయి మృతి చెందిన వెంకట లక్ష్మమ్మ**

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఇంటి ఆవరణంలో ఎలక్ట్రానిక్ స్కూటీ ఛార్జింగ్ పెట్టి ఉండగా అకస్మాత్తుగా ఆ స్కూటీ లోంచి మంటలు వ్యాపించి పేలి అక్కడే ఉన్న వెంకట లక్ష్మమ్మ (62) అనే మహిళ మృతి చెందిన సంఘటన పోట్లదుర్తి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే ఎర్రగుంట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే స్కూటీ మొత్తం కాలి పోయింది . వెంకటలక్ష్మమ్మ కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందినది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎర్రగుంట్ల మండలం పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో నివాసం ఉంటున్న వెంకట లక్ష్మమ్మ తన ఇంటి ఆవరణంలో ఎలక్ట్రానిక్ స్కూటీ ఉంది. ఈ ఎలక్ట్రానిక్ స్కూటీ కి ఛార్జింగ్ పెట్టి ఉంచారు. అయితే ఈ ఛార్జింగ్ ఎక్కుతున్న సమయంలో అకస్మాత్తుగా స్కూటీ నుంచి మంటలు వ్యాపించాయి. అక్కడే ఉన్న నిద్రిస్తున్న వెంకటలక్ష్మమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని ఎర్రగుంట్ల పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. చార్జింగ్ ఉపయోగించిన ప్లగ్ పాయింట్లో, వాహనంలో ఏదైనా లోపం ఉందా.. అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తూ ఉన్నారు. వాహనం పేలుడుకు గల కారణాలను కూడా అన్వేషించుచున్నారు.



ఎలక్షన్ స్కూటీ సమస్త కు సమాచారం పంపినట్లు తెలుస్తోంది. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు తెలియజేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో వేలం పాటలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ప్రాంగణంలో శ్రీ కనుమ పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ మరియు వివిధ ప్రాంతాల్లో ఉన్న మఠానికి సంబంధించిన భూములకు వేలం పాటలు నిర్వహించినట్లు దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 486,487 సర్వే నెంబర్లలో గల 11 ఎకరాల 28 సెంట్లు భూమిని లీజుకు ఇచ్చేందుకు వేలంపాట వేయడం జరిగినది. ఈ వేలం పాటలో తిప్పన మాధవ నాయుడు ఒక సంవత్సరానికి మూడు లక్షల 14 వేల రూపాయలు లీజు అమౌంట్ చెల్లించేలా వేలంపాట దక్కించుకున్నారు. సంవత్సరాల కొద్దీ నిరుపయోగంగా ఉన్నటువంటి భూమిని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ముందుచూపు ఆలోచనతో సాగు చేసుకునే విధంగా తయారుచేసి సంవత్సరానికి మూడు లక్షల రూ. 14 వేలు ఆదాయం వచ్చేలా కృషి చేయడం చాలా గొప్ప విషయం. స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అనాథవృద్ధులకు అన్నదానం


### డా. షేక్ ఇబ్రహీం



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక పాత గండి రోడ్డులోని మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అన్నదానం నిర్వహించినట్లు డా. షేక్ ఇబ్రహీం అన్నారు. శుక్రవారం తన కుమార్తె ఇనయా పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే వృద్ధులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ వేడుక వీరి మధ్య నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. అనాథలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు విజయ్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షకు హాజరుకండి

### కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి పిలుపు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కడప బార్ అసోసియేషన్ హాల్ నందు శనివారం ఉదయం 11 గం.నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ మోడల్ పరీక్షకు యువ న్యాయవాదులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రవదన పిలుపు ఇచ్చారు. శుక్రవారం వారు బార్ అసోసియేషన్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28 న జరగబోతున్న జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షకు ముందుగా జరగబోతున్న ఐఏఎల్ మోడల్ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు. శనివారం ఉదయం 10. 30 నిమిషాలకే బార్ అసోసియేషన్ హాలు వద్దకు పరీక్ష రాయదలుచుకు న్నవారు చేరుకోవాలని 11 గంటలకు ఖచ్చితంగా మోడల్ పరీక్ష ప్రారంభమ వుతుందని, ప్రతి ఒక్కరూ ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఐఏఎల్ జిల్లా నాయకు లు సి. సుబ్రహ్మణ్యం, టీ. ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప బార్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రెజరర్ సురేష్, స్పోర్ట్స్ సెక్రటరీ చిన్నయ్య పాల్గొన్నారు.

## దళితులకు సొంత భూములు ఉండకూడదా?

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : దళితులు ఎల్లకాలం అగ్రకులాల వారి పొలాలలో కూలీలుగానే పని చేయాలా? వారు సొంత భూములలో వ్యవసాయం చేసుకోకూడదా? దళితులకు కొద్దిగా పొలం ఉన్న ఎందుకు అగ్రకులాల వారు ఓర్చుకోలేకున్నారని, వారికున్న పొలాలను ఎలాగైనా లాగేసుకోవాలని పని కట్టుకొని ఆ భూములను లాగేసుకుంటున్నారని, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 12వ రోజు ఆయన పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వందల వేల ఎకరాలు భూమి కలిగిన అగ్రకులాల వారు దళితులకు సెంట్ల భూమి ఉన్న ఓర్చుకోలేకున్నారని, దానిని ఎలాగైనా పొందటానికి తప్పుడు పత్రాలను తయారు చేసుకుని, డబ్బు అధికారాన్ని ఉపయోగించుకొని దళితుల భూములను దోచుకపోతున్నారన్నారు. పాతకడప దళితులకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమి వారికే చెందాలని, సంబంధిత రెవెన్యూ అధికారులు వారికి న్యాయం చేయాలని, వారు చేస్తున్న దీక్ష లకు పౌర హక్కుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు నిర్వహించే ప్రత్యక్ష ఆందోళన కార్యక్ర మాలలో మేము భాగస్వాములు అవుతామని దళితుల భూమి దళితులకు చెందే అంతవరకు వారితో కలిసి పోరాడుతామని తెలిపారు. దీక్షలలో కూర్చున్న వారు వెంకటసుబ్బయ్య, దివాకర్, హనుమంతు,పాలమ్మ, ఓబులమ్మ, కార్యక్రమంలో లలిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేశు, మడగలం ప్రసాద్, ఓబయ్య, చినసుబ్బయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలు వాడరాదు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: యువత మాదకద్రవ్యాలు వాడరాదని ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ కవితా ప్రసన్న తెలిపారు. శుక్రవారం మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రూపానంద్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న డాక్టర్ కవితా ప్రసన్న మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిస కారాదని, వీటి వాడకం వలన నేరప్రవృత్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాదకద్రవ్యాల పర్యవసానాలను యువతకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ గోపాల్, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ కి ఆధారమైన చెవులను కాపాడుకోవాలి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కమ్యూనికేషన్‌కి ఆధారమైన చెవులను కాపాడుకోవాలని విజయవాడ నుంచి విచ్చేసిన ప్రముఖ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీకృష్ణ గీతా ఆశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత వినికిడి అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు పట్టణ ప్రజలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ శ్రీనివాస్ వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగే లోపే మనం తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని, కావున మన శరీర భాగాల్లో ఉన్నటువంటి చెవులు ఎంతో కీలకమైనటువంటి పాత్రను పోషిస్తాయని, మనం ఒకరి నుంచి ఒకరికి మాట్లాడే కమ్యూనికేషన్ శబ్దం ద్వారానే తెలుస్తుందని, కాబట్టి దానిలోపాలు ఎవరైనా ఉన్నా ఇప్పుడే తెలుసుకొని తగు జాగ్రత్తలు పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శారదా భవాని, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీదు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వెలుగులోకి 18వశతాబ్దం నాటి విగ్రహం



బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలం రేకులకుంట గ్రామంలో ఎస్సీ కాలనీ దక్షిణాన 18వ శతాబ్దం నాటి విగ్రహం బయలు పడిందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మాట్లాడుతూ వైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు ఉదయం తన పొలాన్ని దున్నుతుండగా ఈ విగ్రహం బయల్పడిందన్నారు. అరుదైన ఈ విగ్రహం ఈ ప్రాంత అలనాటి చరిత్రను తెలియజేసేందుకు సాక్ష్యాధారమని ఆయన చెప్పారు. ఇది ఒక మహిళా విగ్రహమని చెప్పారు.ఎడమవైపు కొప్పు ధరించి ఉందని తెలిపారు. మెడలో పెండెంట్ (పతకం) ధరించి ఉందని చెప్పారు. ఎడమవైపు చేతిలో ఒక చంటి పిల్లోడిని నడుముకు పట్టుకొని ఉందని రచయిత వివరించారు. కుడి వైపు చేతిలో ఒక పుష్పాన్ని చేపట్టినట్లు ఆనాటి శిల్పకారులు అద్భుతంగా చెక్కారని ఆయన వెల్లడించారు. నడుము నుంచి వస్త్రాధరణ చేసినట్టు కానవ వస్తోందని చెప్పారు. కాళ్లకు, చేతులకు కడియాలు ధరించిన్నట్లు చిత్రీకరించారన్నారు. చెవులు చాలా పెద్దవిగా చెక్కారని చెప్పారు. ఈ విగ్రహం గురించిన సమాచారాన్ని కడప యోగివేమన విశ్వవిద్యాలయ లలిత కళల విభాగపు సహాయ ఆచార్యులు కోట మృత్యుంజయ రావుకి తెలుపగా ఆయన ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహమని స్పష్టం చేశారని రమేష్ వివరించారు.

## ప్రమాదంలో గాయపడ్డ కౌన్సిలర్ కుమారుని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఇటీవల ప్రమాదవశాత్తు కారు ప్రమాదంలో గాయపడిన కౌన్సిలర్ కుమారుడిని మునిసిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరంగాపురం కౌన్సిలర్ మరియు సీనియర్ వైసిపి నాయకులు మల్లికార్జున రెడ్డి మరియు శివలక్ష్మి కుమారుడు ఇటీవల కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన మల్లికార్జున రెడ్డి కుమారుడిని వైసీపీ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి మరియు చైర్మెన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి మరియు పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుటుంబ సభ్యులు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కెసి పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో మెగా వైద్య శిబిరం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక కొర్రపాడు రోడ్డులోని కె సి పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో నేడు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కె సి పుల్లయ్య ఫౌండేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో శ్రీ శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి వైద్యులు రాజశేఖర శర్మ, బి.ఎల్.ఎన్.రెడ్డి, హరీష్ బాబు, నాగశేఖర్ రెడ్డి విచ్చేసి కార్డియాలజి, ఆర్థో, జనరల్ మెడిసిన్ సేవలు అందిస్తారని వివరించారు. కావున స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రేపు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 29 ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహిస్తున్నామని ఆర్ఎస్ఎస్ ప్రొద్దుటూరు నగర కార్యవాహ బాలసుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం పట్టణంలో స్థానిక రామేశ్వరంలోని శ్రీ చౌడేశ్వరి తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా అనంతపురం విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్, ముఖ్య అతిథిగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ యాదవ్ విచ్చేస్తున్నారని వివరించారు. కావున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# వనం- మనం మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి పం చాయతీ పరిధిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డ్వామా పథక సంచాల కులు బి. ఆది శేషారెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజినల్ అధికారి చంద్ర మోహన్ తో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ పథకంలో భాగంగా వనం-మనం మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ జె. సుబ్బారెడ్డి మండల ప్రజాపరిషత్ పరిపాలన అధికారి డి. మల్లికార్జున రావు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పూజ శివ యాదవ్, లగసాని వీరయ్య యాదవ్, నాగయ్య యాదవ్, స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధి హామీ పథకానికి చెందిన ఏపీఓ హరికృష్ణ , ఈసీ జగన్ మరియు ఇతర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వనం - మనం కార్యక్రమం

### పాల్గొన్న ప్రిన్సిపల్ ఇందిర



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో భాగంగా దాదాపు 30 మొక్కలు నటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్ పాల్గొని మొక్కలు నాటారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, తెలుగు ప్రొఫెసర్ ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు. జంతుశాస్త్ర ఉపన్యాసకులు, వృక్షశాస్త్ర ఉపన్యాసకులు మధుసూదన్ రెడ్డి, పాల్గొని యవతశక్తిని సద్వినియోగ పరుచుకొని సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలని, చక్కగా చదువుకొని అభివృద్ధి సాధించాలని, పర్యావరణ స్నేహ శీలురుగా ఎదగాలని సూచించారు. అలాగే విద్యార్థులను యూనివర్సిటీ స్థాయి వరకూ మీ చదువులు కొనసాగించాలని, ప్రేరణాత్మక సందేశాలిచ్చారు. వనం మనం అంటే మనం వరంగా మారాలని పకృతి భాగస్వామ్యం కావాలని, మనకు అవసరమైన గాలి ,నీరు, ఆహారం ఈ ప్రకృతి నుండే లభిస్తాయని, భవిష్యత్ తరాల కోసం ఈ పర్యవరణాన్ని రక్షించాలని, ప్రిన్సిపల్ ఇందిర ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

**వేంపల్లె మేజర్ న్యూస్:** పంచాయతీ పరిధిలో నెలకొన్న పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వీటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని జడ్పీ సిఇఓ ఓబులమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు తో కలిసి ఆమె పర్యటించారు. జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, జడ్పీ అద్దె గదులను పరిశీలించారు. పాఠశాలల్లోని మౌలిక వసతులు, జడ్పీ అద్దె గదులు, పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లోని కొన్ని అసంపూర్తిగా ఉన్న గదులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, పంచాయతీ ఇఓ మాధవరెడ్డి, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్టి, హెచ్ఎంలు శివమునెమ్మ, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతగా వ్యవహరిస్తే అక్రమ కేసులు ఉండేవి కావు


### -మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి -సాధారణ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కమిషనర్, అధికారులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే నాపై, కౌన్సిలర్లపై అక్రమ కేసులు ఉండేవి కావని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ గతనెల 25వ తేదీన మున్సిపల్ కమిషనర్ రాముడు, డీఎస్పీ మురళీ నాయక్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహాల చుట్టూ కట్టిన టీడీపీ జెండాలు, తోరణాలు తొలగించాలని చెప్పడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కమిషనర్ మహానాడులో ఉన్నానని సీఐకి తెలపాలని, సీఐకి తెలిపితే ఆయన కమిషనర్ మీద చెప్పి రెస్పాండ్ కాకపోవడంతో అందుకు తామే టీడీపీ తోరణాలను మాత్రమే తొలగించామని, ఇదంతా ఒక కానిస్టేబుల్ సాక్ష్యంగా ఉన్నారన్నారు. కానిస్టేబుల్ వీడియో కూడా తీయడం జరిగిందన్నారు. మాపై అక్రమ కేసు బనాయించి మరుసటి రోజు రాత్రి 12గంటలకు వేముల పోలీస్టేషన్కు తీసుకెళ్లి కౌన్సిలర్లను కులాల పేరుతో దూషించి గొడ్డును బాది చిత్రహింసలకు గురిచేశారన్నారు. బట్టలు ఊడదీసి ఫొటోలు తీసి ఈ విధంగా నాకు తెలిసి కౌన్సిలర్లపై పోలీసులు ఇలా చేసి ఉండరన్నారు. వేముల పోలీస్ స్టేషన్ నుండి ఎడమ వైపు వాహనంలో తీసుకెళ్లడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పందించడంతో కౌన్సిలర్లను జమ్మలమడుగు తీసుకెళ్లడంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పందించడంతో కౌన్సిలర్లను జమ్మలమడుగు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా జరిగిన విషయాన్ని వివరించడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి ఎలాంటి గాయాలు లేవని స్టేట్మెంట్ తీసుకోవడం జరిగిందన్నారు. కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ అక్రమ కేసుపై హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఆ రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. మమ్మలను 22 రోజులపాటు జైలులో అక్రమంగా పెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదన్నారు. రౌడీలను చూసినట్లు చూడటం చాలా బాధాకరమన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ తీర్మానించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆయుదాలు లేకపోయినా నాతోపాటు మరో 15 మందిపై అటెంట్ మర్డర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే అక్రమ కేసులు ఉండేవి కాదన్నారు. అదేవిధంగా 10రోజుల క్రితం రింగ్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి మైనర్ బాలురు పాలాభిషేకం చేసి శుభ్రం చేస్తుంటే వారిపై కూడా విచక్షణారహితంగా అటెంట్ మర్డర్ కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికి కూడా మున్సిపల్ అధికారులు పట్టణంలో అక్కడకక్కడా టీడీపీ కటౌట్లు అడ్డుగా ఉన్నా వాటిని ఇంతవరకు తొలగించలేదన్నారు. అదే మన పార్టీ జెండాలు ఏవి ఉన్నా మూడు రోజుల్లో శ్రద్ధగా తీసేస్తున్నారన్నారు. అధికారులందరూ పోలీసులు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి అక్రమ కేసులు ఉండవన్నారు. సమస్యలపై తక్షణమే స్పందించాలి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్రాలతో ఆస్తులు కాజేసే వారికి వత్తాసు సబబా


### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నకిలీ పత్రాలతో ఆస్తులు కాజేసే వారికి వత్తాసు సబబు కాదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలో వున్న ఎంపిపి శేఖర్ యాదవ్ భూమికే 19వ వార్డు కౌన్సిలర్ మునీర్ నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ సృష్టించి, ఈ భూమిని ఒక వ్యక్తి వద్ద దాదాపు 25 లక్షలకు తనఖా పెట్టడంతో పాటు, మరో వ్యక్తి వద్ద అడ్వాన్స్ తీసికొని విక్రయించారని, కాగా ఈ భూమి డాక్యుమెంట్ వున్న వ్యక్తి కి ఆ భూమి అతని జననానికి ముందే ఎలా సంక్రమిస్తుందని ప్రశ్నించారు. ఈ నకిలీ డాక్యుమెంట్లు, సీల్, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన వ్యక్తులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అభయం వుందని, అందువలనే పోలీసులు వారి పైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ భూమిని నిజాయితీగా గత 6 నెలల క్రితం కొన్న ఎంపిపి శేఖర్ యాదవ్ వద్ద అసలైన డాక్యుమెంట్లతో పాటూ హిస్టరీ వుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపిపికి ఈ భూమి విక్రయించిన వ్యక్తి నేటికీ ఈ ఇబ్బందులు చూడలేక తిరిగి కొని డబ్బులు ఇస్తానని చెప్పి హుందాగా వ్యవహరించారని వివరించారు. పోలీసులపై ఎన్నడూ రాజకీయ నాయకుల జోక్యం వుండకూడదని తెలిపారు. ఈ విషయంలో జిల్లా ఎస్పీ కల్పించుకోవాలని కోరారు. ప్రజా ప్రతినిధుల పరిస్థితే ఈ విధంగా వుంటే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయమై ఎంపిపి శేఖర్ యాదవ్ డిఎస్పీ, ఎస్పీ తో పాటు రిజిస్టార్ అండ్ స్టాంప్స్ ఐజీ కి ఫిర్యాదు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, నాగేంద్ర రెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, అనిల్, గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు పునర్ ప్రారంభం

**అటవీ శాఖ నిలిపివేతపై స్పందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**
**అటవీ శాఖ అధికారులతో చర్చించిన రవాణా శాఖ మంత్రి.**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశీనాయన మం డలంలో వెలిసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్యోతి క్షేత్రానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను పునర్ ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి. గత కొద్ది రోజుల నుంచి అటవీ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పుణ్యక్షేత్రమైనటువంటి జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసును నిలుపుదల చేసిన విషయాన్ని కూటమి నాయకులు రవాణా శాఖ మంత్రి తెలపగా వెంటనే స్పందించిన మంత్రి ఆర్టీసీ బస్సులు తిరిగి ప్రారంభించేందుకు మంత్రి సూచన మేరకు జిల్లా కలెక్టర్ తో చర్చించిన రవాణా అధికారులు. ప్రజల ప్రయాణ సౌలభ్యం దృష్ట్యా త్వరితగతిన నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వం. నేటి నుండే తిరిగి ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి తీసుకురావడంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని వెంటనే క్షేత్రానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల భక్తులు అభినందనలు తెలిపారు.

**మంత్రి ఆదేశాలను స్పందించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి..**

కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు యధావిధిగా నడుస్తున్నాయి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రయాణికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదుఅని నేటి నుంచిఉదయం నుండి ఆర్టీసీ బస్సుసర్వీసులు నడుస్తు అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అటవీ శాఖ అధికారులతో చర్చించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ ఆర్టీసీ బస్సులు కాశి నాయన చేత్రానికితిరిగి ప్రారంభించేందుకు రవాణా శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరిఆదేశాలు జారీ చేశారు.

# మెక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని కాపాడేందుకు పెద్ద ఎత్తున మెక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధి హామీ పథకం ఏపీవో వసంత్ కుమార్ ప్రజలకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని పర్లపాడు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాథమిక పశు వైద్య శాలలో పెద్ద ఎత్తున మెక్కలు నాటారు పశు వైద్యాధికారి శివ జ్యోతి ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి ప్రసాద్ తోట జయరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ కరుణాదేవి ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు గ్రామీణ శ్రామికులు పాల్గొన్నారు

# అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

### సీఎం చంద్రబాబు హయాంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న ఆంధ్రప్రదేశ్

### జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూమేష్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా పరిపాలన సాగుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగుంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, అమలు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రంలో కచ్చితంగా అమలు చేసే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలాంటి వారిని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం నియోజక వర్గం అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అలాగే గ్రామాలు, వార్డులలో జరుగుతున్న జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకుడిని పరామర్శించిన కాశినాయన జెడ్పిటిసి



**కలసపాడు మేజర్ న్యూస్** మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ముత్తుముల జయరామిరెడ్డి నీ కాశినాన మండల జడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో అనారోగ్యానికి గురై చికిత్స పొందారు. ఈ సందర్భంగా ఇంటికి వచ్చిన జయరామిరెడ్డిని దేవసాని సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ మంచి కార్యకర్త జయరామిరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బోయిళ్ళ ఓబులరెడ్డి కొండా శేషయ్య గారి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అన్యాయాలు అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం

### రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్



**పులివెందుల మేజర్ న్యూస్** రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా బలిజ కులస్తులపై అన్యాయాలు అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని ఉద్యమిస్తామని రాయల్ పీపుల్స్ ఫ్రింట్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం కు చెందిన బలిజ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీపతి బాలుడు కుటుంబ సభ్యులను శుక్రవారం ఆయన వారి స్వగృహంలో కలిసి ఇటీవల వారి భూకబ్జా వివరాలను, జరిగిన సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి శేఖర్ రాయల్ మాట్లాడుతూ పులివెందులకు చెందిన శ్రీపతి బాలుడు, శ్రీపతి చక్రవర్తి కుటుంబ సభ్యులకు చెందిన రిజిస్టర్ భూమిని అధికారదర్పంతో కొంతమంది నాయకులు, అధికారులు కుమ్మక్కై దొంగ రిజిస్టర్లు చేసుకొని భూకబ్జాకు పాల్పడడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గతంలో శ్రీపతి బాలుడు ఆయన సతీమణి పేరుతో ఉన్న ప్లాట్‌ను పులివెందుల పట్టణానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏ విధంగా కబ్జా చేస్తారని ఏ విధంగా రిజిస్టర్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. అధికారులు, అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి తప్పులు చేస్తూ పోతే న్యాయస్థానాలను ఆశ్రయించి తగిన రీతిలో పోరాడుతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి రాయలసీమ వ్యాప్తంగా ఉన్న బలిజలు ఎంతో కృషి చేశారని ఈ విషయాన్ని రాష్ట్ర పెద్దలు గుర్తుపెట్టుకోవాలి అన్నారు. రాయలసీమ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయంగా ఆర్థికంగా బలిజలు నేటికీ దోపిడీకి గురవుతున్నారని ఆయన పేర్కొ న్నారు. పులివెందులకు చెందిన శ్రీపతి బాలుడి భూమిని ఇంత దారుణంగా అక్రమంగా అధికారులు అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతూ అక్రమాలకు పాల్పడడం వల్ల భవిష్యత్తులో వారికి న్యాయస్థానాల నుంచి చట్టాల నుంచి తీవ్ర సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. అనంతరం ఆయన స్థానిక శ్రీకృష్ణదేవరాయ నగర్ లో ఉన్నటువంటి బలిజ సంఘం కార్యాలయంలో బలిజ సంఘం నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల శ్రీపతి బాలుడికి జరిగిన అన్యాయంపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ఏం చేపట్టాలన్న విషయంపై మాట్లాడారు . అందరూ సంఘటితంగా ఉండాలని ఈ పోరాటాన్ని ఆపకూడదని మనకు న్యాయ స్థానాలు చట్టాలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని ముందుకు పోవాలన్నారు .అవసరమైతే పులివెందుల శ్రీపతి బాలుని కుటుం బానికి రక్షణగా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్నటు వంటి బలిజలను పులివెందులకు రప్పించే ఏర్పాట్లు కూడా చేస్తామన్నారు. వారి కుటుంబానికి ఎలాంటి ప్రమాదం జరిగినా , అన్యాయం జరిగినా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జనసేన నాయకుడు వెంకటరమణ, ఆర్పిఎఫ్ పొలిటికల్ సెల్ కన్వీనర్ జె ఎస్ బాబు రాయల్, పులివెందుల బలిజ సంఘ అధ్యక్షులు గూడూరు ప్రసాద్, కార్యదర్శి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు ఏర్వ వెంకటసుబ్బయ్య, బలిజ సంఘం నేతలు కడియాల లక్ష్మీనారాయణ, తోటమ్ శెట్టి హరి, మాజీ కౌన్సిలర్ కొంగనపల్లె రవి, అల్లం రంగ నాయకులు రాయల్, అంబకపల్లె బాబు, బ్యాటరీ ప్రసాద్ సర్వేశ్వరుడు శ్రీపతి పెద్దబాలుడు, పోలిశెట్టి కృష్ణమూర్తి, వెంకట నారాయణ, మందాల కార్తీక్, రఘునాథ్, ఆలవపాడు శ్రీరాములు, ఆర్పిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీపతి శ్రీనివాసులు, శ్రీపతి చక్రవర్తి పట్టణానికి చెందిన బలిసంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండిక్షేత్ర అసిస్టెంట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

### పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ



**చక్రాయపేట మేజర్ న్యూస్:** దేవదాయ ధర్మాదాయ చట్ట ప్రకారం గండి వీరాంజ తనేయ స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య పై చర్యలు తీసుకోవాలని పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ కోరారు.శుక్రవారం దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమీషనర్ పట్టెం గురు ప్రసాద్‌కు పాలక మండలి సభ్యులు, ఛైర్మన్ నివేదిక సమర్పించారు. ఆలయ కమిటీ ఆమోదం లేకుండా ఇష్టానుసారంగా అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య వ్యవహరిస్తున్నట్లు గవర్నర్ కీ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ అధికారిగా విచ్చేసిన ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ గండి క్షేత్రాన్ని విచ్చేశారు. ఆలయంలోని పలు సమస్యలు, అసిస్టెంట్ కమిషనర్ తీరు పట్ల ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణ తేజ అన్నారు. ఆలయానికి సంబంధిత ఖజానా, పరిపాలన నిధులు, వార్షిక బడ్జెట్, జమ-ఖర్చులు వాటి వివరాలను అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య, పాలక మండలి, ట్రస్ట్ ఛైర్మన్ దృష్టికి తీసుకురాలేదన్నారు. ఇంత వరకు ట్రస్టు బోర్డు సమావేశం నిర్వహించలేదని, ఆర్థిక లావాదేవీల విషయంలో తన సొంత నిర్ణయాలు తీసుకొంటున్నట్లు ఫిర్యాదు చేశారు. ఉద్దేశ పూర్వకంగా తనను, పాలక మండలి సభ్యులను గౌరవ మర్యాదలను భంగం కలిగించే రీతిలో ప్రవర్తిస్తున్నట్లు కావాలి కృష్ణతేజ వివరించారు. అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్యతో వెంకటస్వామి ఆలయ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అజమాయిషీ చేస్తున్నారన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేసి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్యపై దేవదాయ ధర్మాదాయ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన అసిస్టెంట్ కమిషనర్‌ని నియమించాలని ఉప కమీషనర్ పట్టెం గురు ప్రసాద్‌ని పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ విన్నవించారు.

# పలు సమస్యలపై తహసీల్దార్‌కి వినతిపత్రం

### ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె మేజర్ న్యూస్:** సర్వర్లు పని చేయకపోవడం, రేషన్ పంపిణీ, పలు అంశాలపై తహసీల్దార్ కీ వినతిపత్రం అందజేసినట్లు ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. శుక్రవారం తహసీల్దార్ హరినాథ్ రెడ్డిని కలిశారు. సర్వర్ డౌన్ కారణంగా సచివాలయాల్లో వేలి ముద్రలు పడని వయసు పైబడిన వారికి ఐ బయోమెట్రిక్ విధానం పొందుపరిచే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రేషన్ బియ్యం పంపిణీలో ఎక్కడ లేని విధంగా బకెట్‌లతో తూకాలు వేస్తున్నారని, వీటిని అరికట్టాలన్నారు. తహసీల్దార్ స్పందించి వీటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులు కూడా తమ కళ్ల ముందు జరిగే ఇలాంటి వాటిపై నిలదియాలని, రేషన్‌బియ్యం బకెట్‌లతో తూకం వేస్తే తహసీల్దార్‌కి, లేదా తమ దృష్టికి తీసుకురావాలని రహంతుల్లా సూచించారు. కార్యక్రమంలో ఆప్ జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్, సభ్యులు గౌస్, షఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# విత్తన దుకాణాలను అకస్మికంగా తనిఖీ

**ఖాజీపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన కాజీపేటలో శుక్రవారం రోజున విత్తన దుకాణాలను ఏడిఏ చంద్రనాయక్, సురేష్ కుమార్ రెడ్డి కాజీపేట మండలం వ్యవ సాయ అధికారి నాగఅర్చన కాజీపేట మండలంలోని విత్తన దుకాణాలను అకస్మికంగా తనికి చేశారు తనిఖీలో భాగంగా బిల్లు బుక్కులు విత్తన నిలువలను పరిశీలన చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు బిల్లు తప్పని సరిగా జారీ చేయాలని రైతులకు అధిక ధరలకు అమ్మరాదని అలా అమ్మిన యెడల తప్పని సరిగా చట్టపకారం చర్యలు తీసుకుం టామని వారు హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు కొను గోలు చేసినప్పుడు దుకాణదారుల నుండి బిల్లు రసీదును రైతులు తీసుకోవాలని వారు పేర్కొన్నారు



# జిఎన్ఎస్ఎస్ కాలువ పనులకు భూమి పూజ

## జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల, ముద్దనూరు మండలాల పరిధిలోని మాదన్నగారి పల్లె, రంగసాయిపురం గ్రామాల మధ్య ఉన్న జిఎన్ఎస్ఎస్ కాలువల పనుల పునః ప్రారంభోత్సవానికి జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి హజరై భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం రంగసాయపురం గ్రామ మధ్య ఉన్న ఈ కాల్వ పనులకు గాను రెండు మండలాల కూటమి నాయకులు కార్యకర్తల మధ్య పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువ పనులు పూర్తయితే రైతులకు గండికోట జలాశయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీంతో రైతులకు పంట పొలాలు నీరు పారే ఫలాలన్నీ సస్యశ్యామలగా మారుతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండలం ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి, ఎర్రగుంట్ల, ముద్దనూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు కూటమి నాయ కులు పాల్గొన్నారు

# బీటెక్ ఫైనల్ సెమిస్టర్‌లో ఫలితాలు విడుదల చేసిన వైవియూ వి.సి



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ సంస్థ ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫైనల్ సెమిస్టర్ లో 99.30 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ జరిగిన బిటెక్ ఫైనల్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు తన చాంబర్లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రొద్దుటూరు వై.ఎస్.ఆర్. వై.వి.యు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. జయ రామి రెడ్డి, ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ. డీన్, ప్రొఫెసర్ కె. వెంకట రమణయ్య వైవియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావుతో కలసి ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బీటెక్‌లోని ఆరు బ్రాంచ్ లకు కలిపి 236విద్యార్థులు పరీక్షలు రాయగా 234 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇద్దరు మాత్రమే ఫెయిల్ అయ్యారని తెలిపారు. 99.30 శాతం ఉత్తీర్ణత లభించిందని వివరించారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్, సిఎస్సి బ్రాంచ్, ఈఈఈ బ్రాంచ్, ఎంఈ బ్రాంచ్, ఎం.ఎం.టి బ్రాంచ్‌లలో 100 శాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ఈసీఈ విభాగంలో 95.70 శాతంమంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణతో పాటు, త్వరితగతిన సమాధాన పత్రాల మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల ప్రక్రియ పూర్తిచేసిన పరీక్షల విభాగాన్ని వీసీ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు...

# ఎరువుల దుకాణాల తనిఖీ



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** శుక్రవారం మండలంలోని పెస్టిసైడ్స్ మరియు ఎరు వుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి బోవిల్ల కృష్ణ సుమంత్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరకు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతా యని వారిని హెచ్చరించారు. నంది మండలంలోని రైతు సేవా కేంద్రంలో నాలుగు యూనిట్ల యూరియా తెప్పించి రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# మాకు న్యాయం చేయాలంటూ వేడుకున్న తల్లి కుమార్తెలు

## మీడియా ఎదుట వాపోయిన బాధితురాలు స్వర్ణలత



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మా భర్త జైపాల్ రెడ్డి మరో మహిళ మోజులో పడి అక్రమ సంబంధం పెట్టుకొని నన్ను మాకు కలిగిన ముగ్గురు కుమార్తెలను వదిలేసి అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ వద్దకు వెళ్లిపోయాడని, మా వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదు ఆస్తిపాస్తులు అన్నిటిని ఆ మహిళకు దోచిపెట్టి, మమ్మల్ని రోడ్డు పాలు చేశారని మాకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు స్వర్ణలత ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎర్రగుంట్ల పట్టణంలో కడప రోడ్డులో తన కుమార్తెలు తో కలిసి మీడియా సమావేశంలో తమ ఆవేదనను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 16 సంవత్సరాల కిందట జైపాల్ రెడ్డి, సున్నలత ఆయన నాకు వివాహమైందన్నారు మా ఇద్దరికీ ముగ్గురు కుమార్తెలు గీత, పావని, ప్రసన్న కలరని అన్నారు. అయితే కొన్ని సంవత్సరాలు కాలం పాటు ఎలాంటి సమస్య లేకుండా మా కుటుంబం సాగి పోయిందని అన్నారు. మా ఆయన జైపాల్ రెడ్డి లారీల బిజినెస్ చేస్తూ ఉండేవారని అన్నారు. అయితే మాకు తెలియకుండా మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఉన్నాడు. ఈ విషయంపై నాకు మా పిల్లలకు న్యాయం చేయాలని తన భర్త అయిన జైపాల్ రెడ్డితో భార్య స్వర్ణలత కోరింది. కానీ జయపాల్ రెడ్డి తనకు అవసరం లేదంటూ అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళ వద్దకు వెళ్ళిపోయాడు. మాకు కలిగిన ముగ్గురు కుమార్తెలు పోషణ బరువైందని, రోడ్డును పడే పరిస్థితి వచ్చిందని స్వర్ణలత వాపోయింది. తనకు పుట్టింటి వారు పెట్టిన బంగారు ఆభరణాలతో పాటు నగదును తమకు ఉన్న ఆస్తిపాస్తులు అన్నిటిని దోచుకు వెళ్లి అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళకు ధార దత్తం చేశారన్నారు. తమకు న్యాయం చేయాలంటూ పలుమార్లు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఎస్పీ కూడా కలిసి తమ జరిగిన అన్యాయాన్ని తెలియజేశామన్నారు. వారి వద్ద నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో గత్యంతరం లేక ఆవేదనతో తన కుమార్తెలతో కలిసి మీడియా ఎదుటకు వచ్చామని బాధ్యతరాలు స్వర్ణలత ఆవేదనతో తెలియజేశారు. ముగ్గురు కుమార్తెల పోషణ చాలా బరువు అయిందని వారిని చదివించాలని వారిని పెంచి పెద్ద చేయాలన్న చాలా ఇబ్బందికరంగా ఉందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్తను తన వద్దకు రప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ మహిళ కోరింది. మరో మహిళ మోజులో పడి కట్టుకున్న భార్యను కుమార్తెలను వదిలేసి వెళ్లడం ఏమిటని ఆమె ఈ సందర్భంగా వాపోయింది. తండ్రి అసర కోసం ముగ్గురు ఆడ పిల్లల ఆవేదన ఎదురు చూస్తున్న వారని తెలియజేశారు. తన భర్త అంబంటి జైపాల్ రెడ్డి తమను వదిలి సంవత్సర కాలం అయినను తమను మోసం చేసి వేరొక మహిళ కలిసి ఉన్నాడని ఆవేదన చెందారు. తన భర్త మావద్దకు చేర్చాలని లేదంటే తాను తమ పిల్లలు ఆత్మహత్య శరణ్యమని మీడియా ఎదుట మహిళ వాపోయారు.

# నమ్మకాన్ని వమ్ముచేయకుండా పని చేయాలి

## బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన సంక్షేమశాఖ అధికారి



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం హిమకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, బీసీ సంక్షేమ శాఖ అధికారిని జ్యోతి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సకారాలు అందించారన్నారు. హిమకుంట్ల గ్రామాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లలు బాగా చదువుకొని హాస్టల్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ అధికారిని జ్యోతితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# దివ్యాంగులకు దశాదిశానిర్దేశం చూపిన దార్శనికురాలు హెలెన్ కెల్లర్ : రూరల్ సిఐ



**పులివెందుల మేజర్ న్యూస్** బధిర వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 145వ జయంతిని పురస్కరించుకుని, పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ సి ఐ, అవోపా సభ్యులతో కలిసి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి, హెలెన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యా%శీ%గులకు అందించారు. అనంతరం పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆర్థిక సహకారంతో అందజేసిన దుస్తులను 30 మంది వికలాంగులకు పంపిణీ చేశారు. అదేవిధంగా అవోపా సేవాసంస్థ వారు అందజేసిన వాటర్ క్యాన్లను 20 మంది దివ్యాంగులకు సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. బధిర దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు చేయూతనిచ్చిన డిఎస్పి మురళినాయక్, అవోపా సంస్థ సభ్యులను వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా" ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి అభినందించారు కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి మేడా సాయిబాబా, పులివెందుల శాఖ అధ్యక్షులు మేడ దినేష్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు రొట్టెల వినోద్ కుమార్, అవోపా కార్యవర్గ సభ్యులు సత్యసాయి సుబ్రహ్మణ్యం, పద్మనాభయ్య, ఉమామహేష్ హరిబాబు, ఆర్. సుబ్రహ్మణ, వికలాంగులసంఘ నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఆర్. వెంకటసుబ్బయ్య, శీలం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

## -ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి



**కలసపాడు మేజర్ న్యూస్** ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న తెల్లపాడు పాఠశాల ఉన్నతపాఠశాలగా అప్ గ్రేడ్ చెంద డంలో ఉపాధ్యాయులు శేఖర్ బాబు,రమాదేవి, వెంకటసుబ్బయ్య కృషి కొనియాడ దగినదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి గ్రామపెద్దలు పేర్కొన్నారు. తెల్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన శేఖర్ బాబు, రమాదేవి, వెంకటసుబ్బయ్యలకు ప్రధానోపాధ్యాయుడు ప్రసాద రెడ్డి అధ్యక్షతన వీడ్కోలు సన్మానకార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో పాల్గొన్న రమణా రెడ్డి, గ్రామపెద్దలు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణమైనప్పటికీ పనిచేసిన పాఠశాల అభివృద్ధికి అంకితమైన వారిని విద్యార్థులు, గ్రామస్థులు ఎప్పటికీ మరిచిపోరన్నారు. గ్రామస్థులతో, తల్లిదండ్రులతో మంచి అవినాభావ సంబంధాన్ని కలిగిఉండి, పాఠశాల అభివృద్ధికి కారకులైన వీరికి గ్రామం తరపున ధన్యవాద ములు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా ఉన్నత పాఠశాలగా మారిన తరువాత తరగతి గదుల కొరత తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ వసతులు కల్పించేలా సహకరి స్తామన్నారు. ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తున్నందున పిల్లలందరినీ ఊరి బడిలోనే చేర్చాలన్నారు. తదనంతరం పాఠశాల తరపున ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి,ఎస్టీయు నాయకులు సత్యనారాయణ, వెంకటరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసులు, శివారెడ్డి, గురయ్య, రోశిరెడ్డి గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు వెండి వినాయక విగ్రహం బహుకరణ



**సింహాద్రిపురం మేజర్ న్యూస్** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం హిమకుంట్ల సాకం స్నేహిత 2024ѕ24 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి 2024 బ్యాచ్ మంచి మార్కులతో ఎస్ఎస్సి పూర్తి చేసుకున్న సాకం స్నేహిత పాఠశాలకు వెండి విఘ్నేశ్వరస్వామి (వినాయకుని) ప్రతిమను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయి తల్లిదండ్రులు సాకం కమలనాథ్ రెడ్డి, సాకం సుజాత లు గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారం అందించారు అన్నారు. అందిస్తూ ఉన్నారు అన్నారు. హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యబుద్ధులు నేర్చుకొన్న విద్యార్థులు అందరు ఇలాంటి సామాజిక బాధ్యత కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందుగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు వారు నిర్వహించారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో




కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం ఎగువ రామాపురం పంచాయతీలో శుక్రవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మహబూబ్ బీ పరిశీలించారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉండి ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లోని చెత్తను చెత్త బండిలో వేసి పారిశుద్ధ్యం మెరుగుపడేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, సర్పంచ్, వెంకటయ్య గ్రామ నాయకుడు బోడెద్దుల బాల అంకిరెడ్డి పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

## దోమకాటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక 1వ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. శుక్రవారం ఆ ప్రాంతంలో డ్రైడే నిర్వహించారు. లార్వా సర్వేలు చేపట్టి, మురికి కాలువల్లోని నీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలని ప్రజలను సూచించారు. దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరి యసిస్, మెదడు వాపు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తే వీటిని నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బాబా ఫకృద్దీన్, సూపర్వైజర్ అంకయ్య పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్యకర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

## విద్యుత్ ఏఈ మహేష్



**కలసపాడు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకంతో విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని కలసపాడు మండల విద్యుత్ ఇంచార్జ్ ఏ ఈ మహేష్ తెలిపారు.. సోలార్ ప్లేట్స్ ఇంటిపై పెట్టుకోవడం ద్వారా పొల్యూషన్ తగ్గించవచ్చని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.. సోలార్ పెట్టుబడికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని ఆయన అన్నారు.. సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే మిగిలిన విద్యుత్ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇతరులకు సరఫరా చేస్తుందన్నారు.. సోలార్ ద్వారా విద్యుత్ బిల్లును పూర్తిస్థాయిలో తగ్గించవచ్చని ఆయన తెలిపారు.. ఈ పథకాన్ని అప్లై చేసుకోవాలంటే సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అందులో రూ.78 వేలు ప్రభుత్వం రాయితీస్తుందన్నారు. అదేవిధంగా బీసీలకు 20వేల రూపాయల రాయితీ ఇస్తుందని, మిగతా వారు కూడా ఈ పథకానికి అప్లై చేసుకుంటే తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు అంది స్తాయని తెలిపారు. కావున ఉచిత సూర్యకాంతిని సద్వినియోగం చేసు కొని విద్యుత్ బిల్లులను కూడా తగ్గించుకోవచ్చని అయితే రూట్ టాప్ సోలార్ పవర్ టెక్నికల్ నెట్ మీటరింగ్ సిస్టం ద్వారా కరెంట్ బిల్లు సుమారు 90 శాతం తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. సోలార్ ఉపయోగించడం వలన బొగ్గు ఆధారిత విద్యుత్ తగ్గుతుందని దీని వలన సహజ వనరులను భావితరాల కొరకు పొదుపు చేసిన వాళ్ళం అవుతామని దీనివలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని సౌర శక్తి నిరంతరం ఉత్పత్తి అయ్యే శక్తి కాబట్టి దీని నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అవుతుందని వారన్నారు. ఇంటిపై సోలార్ ప్లేట్స్ పెట్టుకోవడం ద్వారా సూర్యుడి నుండి వచ్చే రిఫ్లెక్షన్ ఎండను సోలార్ తీసుకోవడం ద్వారా వేడిని తగ్గించుకోవచ్చని ఆయన పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అత్యున్నత లక్ష్యాలకు అద్భుత వేదిక కడప ఆర్ట్స్ కళాశాల

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్** అత్యున్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులకు ఉన్న అద్భుత వేదిక కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని.. ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ పీజీ సెట్ 2025) ఫలితాలలో ఎం.కామ్ సబ్జెక్ట్ నందు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకును సాధించిన కళాశాల విద్యార్థి ఎం. చిన్మయ వెంకట సాయి కి.. శుక్రవారం తన చాంబర్ నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ నగదు బహుమతి అందించి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాలలో అన్ని వసతులు అందు బాటులో ఉన్నాయని కంప్యూటర్ ల్యాబ్, ఎన్సిసి, స్పోర్ట్స్, విశాలమైన ఆట స్థలము అతిపెద్ద లైబ్రరీ ఏ కళాశాలలో లేని అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆర్ట్స్ కళాశాలలో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. రామకృష్ణ, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎన్.సి.సి అధికారి కెప్టెన్. డాక్టర్. నీలయ్య, డాక్టర్ మధుసూదన, డాక్టర్ నాగ రాజు, డాక్టర్ కృష్ణవేణి, శివరాం, రెడ్డి భాష, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడితో ఇబ్బందులు


## ఎంపీడీవో వెంకటరమణకు వినతిపత్రం అందించిన గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో ఉండే కార్యదర్శులకు పని ఒత్తిడి అధికంగా ఉందని , దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు వాపోయారు శుక్రవారం ఎర్రగుంట్ల ఎంపీడీవో సభ భవనం నందు ఎంపీడీవో వెంకటరమణకు కార్యదర్శుల సంఘం తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ నందు గౌరవ కమీషనర్ సూచనల మేరకు ఉదయం 6 గంటలకు పారిశుద్ధ్య పనులకు వెళ్లి సాయంత్రం వరకు 12 గంటలు విధులు నిర్వర్తిస్తు మా శాఖ మరియు సచివాలయం ఇతర విధులు నిర్వర్తిస్తు కుటుంబానికి సమయం కేటాయించలేక మేము దీర్ఘకాలిక అనారోగ్యాలతో అనేకమంది బాధపడుతున్నారు. కొంత మిత్రులు ఒత్తిడి తాళలేక తనువు చాలించటం కోకొల్లలు అని తెలియజేస్తు, మచ్చుకు కొన్ని సమస్యలు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాము పై సమస్యల పరిష్కారం కొరకు కలెక్టర్ దృష్టికి తమరు తీసుకువెళ్లి మా సమస్యలను పరిష్కరించగలవారని కోరారు.

# కాళ్లకూరి మలిచిన అద్భుత శిల్పం 'చింతామణి'

## రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల



**కడప టౌన్ మేజర్ న్యూస్:** ఇతి వృత్త నిర్మాణం, పాత్రల విశ్లేషణ, సన్నివేశ కల్పన,సామాజిక స్పృహ, పద్య రచనా ప్రౌడిమ, సంభాషణా చాతుర్యం, రసస్ఫూర్తి – ఇలా అన్ని కోణాల్లోంచి కాళ్ళ కూరి నారాయణరావు అద్భుతంగా చింతామణి నాటకాన్ని మలిచారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో కాళ్లకూరి నారాయణరావు గారి 98వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆనాడు సమాజంలో వేశ్యాలంపటం బాగా ఉండేదని, ఎంతో మంది విటులు వేశ్యలకు తమ యావదాస్తిని ధారబోసి బికారులయ్యారని చెప్పారు .ఎంతో మంది కుల స్త్రీలు తమ భర్తలు వేశ్యాలోలురు కావడం మూలాన సంసార సుఖాలకు దూర మయ్యారని, ఆనాటి సమాజంలో ఇలాంటి దయనీయ పరిస్థితులకు కాళ్ళకూరి చలించి పోయి వేశ్యా లోలత్వం మంచిది కాదని ప్రబోధించ డానికే ఈ నాటకం రాశారన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ చింతామణి నాటకం ప్రదర్శించిన తొలి రోజుల్లో వేశ్యలు ఈ నాటకం చూసి పడుపు వృత్తి మానుకొని సంసారిక జీవితం గడిపారని, ఇది చరిత్ర చెప్పే సత్యమని తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ సమకాలీన సమాజంలో అనేక సమస్యలను జోడించి రస రమ్యంగా చింతామణి నాటకాన్ని రాశారని, ఈ నాటకం ద్వారా గొప్ప మార్పు వచ్చిందని చెప్పారు. బ్యాంక్ గంగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగా, సంఘ సంస్కర్తగా, కవిగా,రచయితగా నారాయణరావు జీవితాన్ని సార్ధకం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వేలాది నాటకాలకు సంగీత సహకారం అందించిన సుప్రసిద్ధ రంగస్థల కళాకారుడు, హార్మోనిస్ట్ యడవల్లి రామలింగయ్యను సన్మానించారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారులు మందల మురళి,ఏవీఎస్ సత్యనారాయణ, బాల ఓబయ్య, ప్రకాశం, నారాయణ, ప్రకాష్, తబలిస్ట్ గంగయ్య పాల్గొన్నారు

# కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీబస్సు సర్వీస్..!

## ఆనందం వ్యక్తం చేసిన ప్రయాణికులు భక్తులు - బద్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ రితీష్ రెడ్డి





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ పవిత్ర కాశీనాయన జ్యోతి క్షేత్రానికి వెళ్లి కాశినాయనను దర్శించుకునేందుకు ప్రయాణించేందుకు వాహనాల సౌకర్యం లేకపోవడంతో భక్తులకు తీవ్ర ఇబ్బందులకు గత కొద్ది రోజుల క్రితం కాశినాయన పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం కొరకు ఏర్పాటు చేసినభవనాలు అడవి శాఖ పరిధిలో ఉన్నవని అధికారులు గుర్తించి క్షేత్రంలో నిర్మించిన నిర్మాణాలను తొలగించేందుకు అటవీశాఖ అదేవిధంగా పోలీస్ సిబ్బంది నిర్మాణాలను తొలగించేందుకు వెళ్లగా పుణ్యక్షేత్రంలో నిర్మా ణాలు తొలగించడం పట్ల భక్తులు ఆందోళనలు చేపట్టగా క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ పుణ్యక్షేత్రంని కి వెళ్లేందుకుఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని కోరగా ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ వెంటనే ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేశారు . కొద్దిరోజులు సజావుగా ఆర్టీసీ సర్వీస్ కొద్ది రోజులుగా నిలుపదల చేయడంతో ఈ విషయ%శీ% కూటమి నాయకులకు తెలియడంతో వెంటనే స్పందించిన నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి స్పందించి రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డికి దృష్టికి తెలపగాఉన్నత అధికారులతో చర్చించి ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్సుసౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్న విషయాన్ని అధికారులకు చెప్పి ఆర్టీసీ బస్సు సర్వీసు తిరిగి యధావిధిగా పునరుద్ధరించబడిందని తెలుగు దేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి తెలిపారు. విషయంపై ఆర్టీసీ అధికారులుస్పందిస్తూ కొన్ని సాంకేతిక కారణాల వల్ల తాత్కాలికంగా బస్సు సర్వీసు నిలిపివేయబడినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారని. దీనిపై భక్తులలో నెలకొన్న ఆందోళనలను పరిగణన లోకి తీసుకొని తాను ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడించారు.

వెంటనే మంత్రి స్పందించి సంబంధిత ఆర్టీసీ అధికారులతో చర్చించి బస్సు సర్వీసు పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు అని తెలిపారు.భక్తులు ఇకపై ఎలాంటి అసౌకర్యం లేకుండా స్వేచ్ఛగా కాశీనాయన దర్శనానికి రావచ్చని ఆయన భరోసా ఇచ్చారు. దీనికి రాజకీయ రంగు పులుముతూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని రితీష్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి పబ్లిసిటీ కోసమైన దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు అని. కాశీనాయన భక్తుల మనోభావాలకు అడ్డంకులు రాకుండా చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటాం అని రితేష్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ సదుపాయాలపై అవగాహన




**వల్లూరు మేజర్‌న్యూస్:** ధరతిఅంబా జన భాగీ దారి అభియాన్ కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ కులాల ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల పై శుక్రవారం నలుపురెడ్డి పల్లె గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, షెడ్యూలు తెగల కుటుంబాలకు రేషన్ కార్డులు పిఎం కిసాన్ కార్డు ఆధార్ కార్డు కులం ధ్రువీకరణ జనాదన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తదితర వాటిని అందించడంపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో తాహశీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, ఏవో కిరణ్ కుమార్ రెడ్డి, ఏపీజీపి మేనేజర్ నాయక్ తదితరులు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సదుపాయాలపై షెడ్యూల్ తెగలకుటుంబాల ప్రజలకు తెలిపారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ అవగాహన కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, ఈవోపి ఆర్ డి శ్రీధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాసమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, టీజి పల్లె సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సరస్వతి దేవికి వెండి ఆభరణాలు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యం దేవస్థానంలో వెలసిన సరస్వతి దేవికి భక్తులు పుల్లగూర గోవిందనాథ చటర్జీ, సతిమణి నాగ వేణమ్మ వెండి ఆభరణాలు సమర్పించారు. శుక్రవారం ఆలయ అర్చకుడు శేషగిరి రావు, ప్రతినిధి సాంబశివుడులకు సుమారు రూ. లక్ష విలువ చేసే వెండి హస్తాలు, కర్ణాలు, కళ్లను భక్త కుటుంబ సభ్యులు అందజేశారు. వేద మంత్రోచ్చరణతో సరస్వతిదేవికి అభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తరా పూజలు చేశారు. అనంతరం ఉభయదారులు సమర్పించిన పట్టు చీరతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కుటుంబ సభ్యులకు దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కుటుంబ సభ్యులు గోపాల్, సుప్రజ, నాగేశ్వరరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# కాలానుగుణంగా మార్పు రావాలి

## ట్రైనీ డీఎస్పీ భవాని




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రజల్లో కాలానుగుణంగా మార్పులు రావాలనిఫ్యాక్షన్ గొడవలు రూపుమాపేందుకు కృషి చేయాలని ట్రైనీ డిఎస్పి భావన సూచించారు శుక్రవారం సాయంత్రం టంగుటూరు గ్రామంలోని శ్రీ మదన గోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో సైబర్ నేరాలు ఫ్యాక్షన్ రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ట్రైన్ డిఎస్పి మాట్లాడుతూ ఫ్యాక్షన్ గొడవలకు దూరంగా ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు ఏదైనా సందర్భాల్లో మాటకు మాట పెరిగి ఆ సంఘటనలు తగాదాల వరకు దారితీస్తాయన్నారు ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఏదైనా ఓటిపి ఫోన్ లింకులు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ముఠా కక్షల వల్ల జరిగే అనర్థాలను వివరించారు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదన్నారు రోడ్డులో ప్రయాణించేటప్పుడు వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు మహిళలు విలువైన ఆభరణాలు ధరించినప్పుడు ఇంటి వద్ద బంగారు వస్తువులు డబ్బులు దాచుకోవడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఇటీవల జరుగుతున్న చోరీలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ పెద్ద ఎత్తున ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి-సిఐ శ్రీనివాసులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గిద్దలూరు వెళ్లే రహదారి ఓబులాపురం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కాశినాయన ఎస్సై యోగేంద్ర వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వేసిన వాటిపై ఫోకస్ చేసి వాటిని తొలగించడమైనది. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, అలాగే అతివేగంగా వాహనాలు నడప రాదని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.

# దారి తప్పుతున్న యువత.. ప్రమాదంలో భవిత


**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గంజాయి, గుట్కా, ఈజీ మనీ, బైక్, కార్ రేసింగ్లు, ఆన్‌లైన్ జూదం, మాదకద్రవ్యాలు, నేరప్రవృత్తి నేటి యువతను పట్టిపీడిస్తున్నాయి. ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులకు తమ పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, వారిపై ప్రేమతో చేసే అతి గారాబం తీవ్ర పరిణామాలకు దారితీస్తోంది. ఈ జాడ్యాలను మొగ్గలోనే తుంచకపోతే నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

**ప్రమాదకర దారిలో యువత..**

ఆధునిక కాలంలో యువత అనేక రకాల అవాంఛిత కార్యకలాపాలతో, వింత పోకడలను అనుసరిస్తోంది. విద్యార్థులుగా ఉన్న యువకులెందరో పెడదారిలో ప్రయాణిస్తూ విలువైన జీవితాలను కోల్పోతున్నారు. నగరాల్లో అర్ధరాత్రి రోడ్లపై కార్లు–మోటార్‌బైక్‌ల పందేలు, మద్యం సేవించి వాహనాలు విపరీతమైన వేగంతో నడపటం, ఆన్‌లైన్ జూదం, మాదకద్రవ్యాల వినియోగంవంటివి తరచూ వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి ధోరణులను గుర్తించి వారిని దారిలో పెట్టాల్సిన బాధ్యత ఎక్కువగా తల్లిదండ్రులమీదే ఉంటుంది. కొంతమంది పిల్లల డిమాండ్లను రెండో ఆలోచన లేకుండా అంగీకరిస్తున్నారు. గతంలో ఇద్దరు యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అతివేగంగా కారు నడుపుతూ ఫ్లైఓవర్ నుంచి కారుతో సహా కింద పడి అసువులు బాశారు. పోలీసులు ఆ కారులో గంజాయిని కనుక్కున్నారు. పందెంలో వందరూపాయలు గెలవడానికి బైక్‌పై కొన్ని సెకెన్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ దాటే ప్రమాదకరమైన క్రీడ ఇటీవల వెలుగుచూసింది. ఇలాంటి పందేల్లో కాస్త అటూఇటు అయితే ప్రాణాలకే ప్రమాదం. అలాంటప్పుడు వారి జీవితాల విలువ కేవలం వంద రూపాయలేనా, జీవితం అంత సులభంగా ముగిసిపోతుందా అనే అనుమానాలు తలెత్తడం సహజం. తల్లిదండ్రులు తమ ప్రియమైనవారిని కోల్పోతే విలపించడం తప్ప ఏమీ చేయలేరు. ఈ పోకడలు సంపన్న కుటుంబాలలోనే కాదు, మధ్య, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లోనూ కనిపిస్తాయి. జరుగుతున్న నేరాల్లో 40శాతం 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్న యువతే కారణమని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**మానవ సంబంధాల క్షీణత..**

బాల్యంలో సరిగ్గా లేని పరిసరాల వాతావరణం, కుటుంబ బంధాలు అంతంతమాత్రంగా ఉండటం, చెడు స్నేహాలు ఎక్కువగా యువత పెడ దారుల్లో ప్రయాణించేందుకు కారణాలవుతాయని మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆధునిక యుగంలో కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లకు బానిసలవుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. పుస్తక పఠనం, క్రీడలకు బదులు సెల్‌ఫోన్లతో కాలం గడపటం ఎక్కువయింది. బాల్యంలోనే పిల్లల ప్రవర్తనను గుర్తించగలిగి, వారికి సరైన సూచనలిస్తూ నడిపిస్తే మంచి పౌరులుగా తయారవుతారు. బాల్యంలో తల్లిదండ్రుల నిర్లక్ష్య ధోరణి, పేలవమైన పర్యవేక్షణ యుక్తవయసులో పెడదారి పట్టడానికి కారణం కావచ్చు. హాడ్జిన్స్ అనే శాస్త్రవేత్త ప్రకారం జూదం, ఇతర వీరోచిత కార్యకలాపాల వెనుక ప్రేరకాలు ఆర్థిక, సామాజిక లాభాలే. విలాసవంతమైన జీవితానికి లేదా చెడువ్యసనాలకు డబ్బు అవసరం ఉన్నప్పుడు దొంగతనాలకు సైతం మొగ్గు చూపే అవకాశం ఉంది. సినిమాలు, సామాజిక మాధ్యమాలు సైతం యువత పెడదారి పట్టేందుకు కారణమవుతున్నాయి. మంచి విషయాల కంటే యువకులు ప్రతికూల విషయాలను సులభంగా స్వీకరిస్తారు.



**క్రమశిక్షణే విరుగుడు..**

ప్రమాదకర ప్రవర్తన వల్ల కలిగే పరిణామాల గురించి తల్లిదండ్రులు తమ పిల్లలతో చర్చిస్తూ ఉండాలి. తల్లిదండ్రుల బలహీనతను గుర్తించడంలో పిల్లలకు ప్రావీణ్యం ఎక్కువ. వారి అభ్యర్థనలను అతి గారాబంతో అంగీకరిస్తే తరవాత మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గుర్తించాలి. తల్లిదండ్రులకు బలమైన క్రమశిక్షణా వ్యూహాలు అవసరం. కిశోర వయస్కులైన పిల్లలను క్రమశిక్షణలో పెంచే విషయంలో తల్లిదండ్రులు ఇద్దరూ ఒకే మార్గంలో నడవాలి. ఈ విషయంలో వారి మధ్య విభేదాలు వస్తే పిల్లల పెంపుదల సజావుగా సాగకపోవచ్చు. పిల్లలతో అరుదుగా మాట్లాడటం, అతిగా మాట్లాడటం రెండూ సరికాదు. యువతకు సరైన క్రమశిక్షణ ప్రస్తుత అవసరం. ఎటువంటి ప్రతికూల, అవాంఛిత ఆలోచనలు లేకుండా వారు సరైన దిశలో సాగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది. దేశాభివృద్ధికి అవసరమైన మూల స్తంభాల్లో యువతరం కీలకమైంది. వారిని మంచి మార్గంలోకి మళ్లించడంలో ప్రభుత్వాల బాధ్యతా ఎంతో ఉంది. గ్రామీణ, పట్టణ యువతకు ఉపాధి కల్పించడం ద్వారా సమాజంలో శాంతిభద్రతలనూ పరిరక్షించవచ్చని పాలకులు గుర్తించాలి.

# శ్రీకృష్ణదేవరాయ బలిజ సత్రం నందు నిత్య అన్నదానం

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం దగ్గరలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం నందు మాత అన్నపూర్ణేశ్వరీ దేవి కృపా కటాక్షలతో, జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అనుగ్రహంతో, మాత జగన్మాత ఈశ్వరిదేవి కృపా కటాక్షలతో శ్రీ కృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘం చే ఈనెల 22 నుంచి ఘనంగా ప్రారంభమై ప్రతిరోజు రుచికరమైన వంటలతో అన్నదానం జరుపబడుచున్నది. కావున భక్తులందరూ భక్తులు గమనించగలరు . బలిజ సత్రం అధ్యక్షులు ధర్మిశెట్టి శ్రీనివాస్ రాయల్ (అశోక్) తెలిపారు.అలాగే బ్రహ్మంగారి మఠం నందలి శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు అన్నదాన సత్రం నందు ప్రతినిత్యం యాత్రికులకు భోజన వసతి అలాగే రూముల వసతి కల్పించబడును. కావున ప్రతి ఒక్క బ్రహ్మంగారి భక్తులు, హిందువులు మరియు బలిజ కులస్తులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ కోరారు.మన సత్రం అభివృద్ధి పదంలో నడిపించవలనని ప్రతి ఒక్క బలిజ తెలగ కాపు సోదర సోదరీమణులకు శ్రీకృష్ణదేవరాయలవారి ఆశీస్సులు పొందగలరని ప్రార్థించడమైనది. అందులో భాగంగా ఈరోజు అనగా ఆషాడ మాసం శుక్రవారం మధ్యాహ్న భోజనం నకు వచ్చిన భక్తులు 60 మందికి పైగా నిర్వహించడం జరిగింది. రోజు వారీగా ప్రతినిత్యం 50 మందికి పైగా అన్నదానం నిర్వహించడం జరుగుతున్నది. వివరాల కొరకు ధరిమిశెట్టి శ్రీనివాస్ రాయల్ 7386164915, మేనేజర్ కొక్కు రవి రాయల్ 901040 1329 నెంబర్లను సంప్రదించాలన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయాల సిబ్బంది పంచాయతికార్యదర్శులు విధులపట్లనిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు జవాబుదారీ తనంగా పని చేయాలని ఎంపీడీవో ఎం. రామనాథరెడ్డి సూ చించారు శుక్రవారం మండల పరిషత్తు సభా భవనంలో పంచాయతి కార్యద ర్శులు గ్రామ సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం తెలిపిన సర్వేలు సకా లంలో పూర్తి చేయాలన్నారు ఇందులో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాటు పడాలన్నారు పంచాయతి కార్యదర్శులు గ్రామ సచివాలయాలవెల్ఫేర్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ డిజిటల్ అసిస్టెంట్లు సిబ్బంది మహిళా పోలీసు విద్య వెల్ఫేర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు గ్రామ సచివాలయాలకు ఏదైనా పనిమీద ప్రజలు అక్కడికి వచ్చినప్పుడు వారి సమస్యను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు ఎవరైనావృద్ధులు వచ్చినప్పుడు వారిని కూర్చుండబెట్టి వారి సమస్యలను కూడా వెంటనే పరిష్కారం అయ్యేలా చూ డాలన్నారు గ్రామ సచివాలయాల్లో రికార్డులను ఏర్పాటుచేసి ప్రజలు తెలిపిన సమస్యలను అందులో పొందుపరచాలన్నారు ఇష్టానుసారంగా విధుల్లో ఉన్నప్పుడు పంచాయతి కార్యదర్శులు గ్రామ సచివాలయం సిబ్బంది తమ కార్యాలయాలను విడిచి వెళ్లేటప్పుడు ఏ పని మీద వెళ్తున్నాము అనే విషయాల నురికార్డులలో నమోదు చేయాలన్నారు ఇష్టానుసారంగా సెలవులు ఇవ్వడం జరగదని సెలవుల్లో వెళ్ళేటప్పుడు ఒక రోజు ముందుగా తెలపాలన్నారు గ్రామాల్లో నెలకొన్న సమ స్యలు అభివృద్ధి పనులపై సమీక్షిం చారు ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్‌డి షాకీర్‌అలీ ఖాన్ మండ లంలోని పంచాయతి కార్యదర్శు లు గ్రామ సచివాలయాల సిబ్బం ది పాల్గొన్నారుభూమిని నిజాయితీగా గత 6 నెలల క్రితం కొన్న ఎంపిపి శేఖర్ యాదవ్ వద్ద అసలైన డాక్యు మెంట్లతో పాటూ హిస్టరీ వుందని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపిపికి ఈ భూమి విక్రయించిన వ్యక్తి నేటికీ ఈ ఇబ్బందులు చూడలేక తిరిగి కొని డబ్బు లు ఇస్తానని చెప్పి హుందాగా వ్యవహరించారని వివరించారు. పోలీసులపై ఎన్నడూ రాజకీయ నాయకుల జోక్యం వుండకూడదని తెలిపారు. ఈ విషయంలో జిల్లా ఎస్పీ కల్పించుకోవాలని కోరారు. ప్రజా ప్రతినిధుల పరిస్థితే ఈ విధంగా వుంటే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయమై ఎంపిపి శేఖర్ యాదవ్ డిఎస్పీ, ఎస్పీ తో పాటు రిజిస్టార్ అండ్ స్టాంప్స్ ఐజీ కి ఫిర్యాదు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, నాగేంద్ర రెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, అనిల్, గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రసన్న లక్ష్మీ జన్మదిన సేవా కార్యక్రమం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అమెరికాలో నివసించే ప్రసన్న లక్ష్మీ 50వ పుట్టినరోజు సందర్భంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రొద్దుటూరు, ఏలూరు, అనంతపురం, కర్నూల్ జిల్లాలలోని వివిధ వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల్లో కేక్ కట్ చేసి, దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ, "ప్రసన్న లక్ష్మీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలు నిజంగా మరువలేనివిని అభిప్రాయపడ్డారు. ఇలాగే సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో లక్ష్మీకాంత్ యాదవ్, వెంకట్ హుస్సేన్, శూలం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాల గ్రామానికి చెందిన కుళ్లాయప్ప అదృశ్యం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన బంధం. కుల్లాయప్ప (68) అతనికి చాలా కాలం నుండి మతిస్థిమితం సరిగా లేకుండా ఉండేది. అప్పటినుంచి కులాయప్పకు వివిధ ఆసుపత్రుల నందు చూపించినప్పటికీ ఫలితం లేదు. అప్పటినుంచి కులాయప్ప ఇంటి వద్దనే ఉంటూ ఉండే వారు. 25వ తేదీన కులాయప్ప భార్య లక్ష్మీదేవి కూలి పనులకు వెళుతూ తన రెండవ కుమార్తె అయిన స్రవంతిని, తన భర్త కులాయప్పను ఇంటి దగ్గరే ఉంచి కూలి పనులకు వెళుతూ ఉండేది. కులాయప్ప తన కూతురుతో నేను బజారుకు వెళ్లి వస్తాను అని చెప్పి ఇంటి నుంచి వెళ్ళినాడు. అదే దినం సాయంత్రం లక్ష్మీదేవి ఇంటికి వచ్చి తన భర్త అయిన కులాయప్ప గురించి తన కూతురిని అడగగా, నాన్న, బజారుకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు అప్పటినుండి తిరిగి రాలేదమ్మా అని కుమార్తె చెప్పింది. లక్ష్మీదేవి, తన బంధువులతో కలిసి కులాయప్ప ఆచూకీ కోసం లింగాల గ్రామం, పులివెందుల చుట్టుపక్కల ప్రదేశాలలో విచారించగా అతని ఆచూకీ తెలియలేదు. అందువల్ల 27వ తేదీ శుక్రవారం లింగాల పోలీస్ స్టేషనుకు వచ్చి తన భర్త యొక్క ఆచూకీ తెలపమని లక్ష్మీదేవి ఫిర్యాదు ఇచ్చినది. పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు.

# ఆటోలు ట్రాఫిక్ రూల్స్ పాటింకాకుండా నిలిపితే చర్యలు తప్పవు

### అర్బన్ సీఐ రాజగోపాల్



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేసిన అర్బన్ సీఐ రాజగోపాల్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి శుక్రవారంవాహనాల, ఆటోలు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఎక్కడబడితే అక్కడ నిలబెడితే చర్యలు తప్పవని సిఐ రాజగోపాల్ తెలిపారు. అనంతరం వాహనాలు తనిఖీ నిర్వహించారు, నడిరోడ్డుపై నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడిన వాహనదారులకు జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని వాహందారులకు తెలిపారు, ఈ వాహనాల తనిఖీలు పోలీస్ సిబ్బంది చెన్నారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య డ్రైవర్ సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భూ సేకరణ పూర్తిచేయాలి!

## అధికారులను ఆదేశించిన జిల్లా జేసీ అధితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా జేసీ అధితి సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పెండెన్సీపై.. శుక్రవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి సంబందిత అధికారులు, ఆయా మండలాల తహశీలర్లతో.. జేసీ అదితి సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు విసి ద్వారా డిఎఫ్ఓ వినీత్ కుమార్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య సంబందిత రీజియన్ల ఎన్ హెచ్ఏఐ, ఎన్ హెచ్ పీడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. తాజాగా కడప- రేణిగుంట నాలుగు లేన్ల జాతీయ రహదారికి ఫారెస్ట్ క్లియరెన్స్ లభించిందన్నారు. అలాగే.. రోడ్డు విస్తరణ ప్రాజెక్టు



పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను దాదాపుగా అధిగమించామన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. ఎన్ హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, ఆర్%డ%బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎన్ హెచ్ ప్రాజెక్టుల ప్రతినిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం కార్యకర్తల ప్రమాదానికి రక్ష

**మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి అందిన ఐదు లక్షల బీమా**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన మృతుని కుటుంబ సభ్యులు**


**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల మే నెలలో అట్లూరు మండలం లోని ఎస్ వెంకటాపురం అక్కిరెడ్డిపల్లి కాలనీకి చెందిన పొత్తపి చిన్నయ్య 54 సం. ఎస్ వెంకటాపురం నుండి బద్వేల్ కు ఆటోలో ప్రయాణిస్తుండగా రాజుపాలెం వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడి ప్రమాదానికి గురై చనిపోయాడు మృతి చెందిన అతడికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు కుటుంబ పెద్ద చనిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబం కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతుందని చిన్నయ్య మరణ వార్త తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇస్తూ టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న చిన్నయ్య కు ఐదు లక్షల బీమా రావడం కోసం దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేసి బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, కడప డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ల దృష్టికి తీసుకుపోయి ఆ కుటుంబానికి దక్కాల్సిన 5 లక్షల పరిహారాన్ని అందించడంలో కీలక పాత్ర వహించారు చిన్నయ్య భార్య అకౌంట్ కి టిడిపి పార్టీ నుండి ఈనెల 25వ తేదీన 5 లక్షల రూపాయలను జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా చిన్నయ్య భార్య మాట్లాడుతూ మా భర్త చనిపోయి ఇబ్బంది పడుతున్న మాకు ఐదు లక్షల రూపాయలను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్



రెడ్డి, కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి లకు వారు ధన్యవాదాలు తెలిపారు

# ఆర్యవైశ్య ప్రముఖుడు వస్త్ర వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ రావు ఘనంగా జన్మదిన వేడుకలు..!

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య ప్రముఖుడు వస్త్రవ్యాపారవేత్త ముచ్చర్ల సుధాకరరావు గారి జన్మదిన వేడుకలు శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ నందు ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే వి సుబ్బారావు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, వార్తసర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు. జర్నలిస్ట్ రమణ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. సుధాకర్ రావు కేక్ ను కట్ చేసి న అనంతరం పలువురు అభిమానులు ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారస్తులు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రానున్న రోజులలో మరెన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రత్యేక కేక్ కట్ చేపించి వారి కేక్ తినిపించి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, 69 వసంతాలు పూర్తిచేసుకుని 70 వసంతంలో అడుగుపెడుతున్న ముచ్చర్ల సుధాకర్ రావు గారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పలువురు ఆకాంక్షిస్తూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించి ఆనందం వ్యక్తం చేశారుజన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు : ముచ్చర్ల సుధాకరరావు గారి జన్మదిన వేడుకల్లో వార్త సర్కులేషన్ సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య



వర్తక సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, పత్తి రాము, గొల్లమందల వేణుగోపాల రామకృష్ణ, ముచ్చర్ల ప్రవీణ్ కుమార్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) పబ్బతి చక్రపాణి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, జొన్నలగడ్డ శ్రీధర్, పబ్బతి హజరత్, పత్తి మురళీకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్, వార్త జర్నలిస్ట్ రమణ, తో పాటు పలువురు పాల్గొని సుధాకర్ రావు గారికి శాలువా కప్పి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

## చరిత్ర అధ్యాపకునికి ఘన సత్కారం



వేంపల్లె మేజర్ న్యూస్: డాక్టరేట్ పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు బాలకొండ గంగాధర్‌ని సత్కరించినట్లు ఆ కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డా. సుధాకర్ తెలిపారు. శుక్రవారం కళాశాల లోని స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం శాలువ కప్పి ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాప కులు డా. సతీష్, డా. రామకృష్ణ, షఫివుద్దీన్, డా. నాగలక్ష్మిదేవి, డా. ఓబుల్ రెడ్డి, మాధవరావు, అరవింద్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం అక్కల్ రెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు వాయు సేన మాజీ సైనికుడు దాసరిపల్లె జోజి (అభయ జ్యోతి మనోవికాస కేంద్రం, సిద్దిపేట హైదరాబాద్) గ్రామం లోని పాఠశాల నందు 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు పలకలు మరియు విద్యాసామగ్రిని అందించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈసందర్భంగా వాయుసేన మాజీ సైనికుడు దాసరి పల్లె జోజి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని కొనియాడారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డి .రామయ్య మాట్లాడుతూ నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్య, క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తున్నారని పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందించడం పట్ల ఉపాధ్యాయుల తరపున, తల్లిదండ్రుల తరపున దాసరిపల్లె జోజి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంసీ గురవయ్య, కె .బాల చెన్నయ్య మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**రాజుపాలెం,మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని కాపాడేందుకు పెద్ద ఎత్తున మెక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధి హామీ పథకం ఏపీవో వసంత్ కుమార్ ప్రజలకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని పర్లపాడు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాథమిక పశు వైద్య శాలలో పెద్ద ఎత్తున మెక్కలు నాటారు పశు వైద్యాధికారి శివ జ్యోతి ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి ప్రసాద్ తోట జయరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వివిధ రకాల పండ్లు పర్యావరణానికి మేలు చేసే మెక్కలను నాటారుబీరం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రాజా గ్రీన్ ట్రస్ట్ నర్సరీ ద్వారా ఈ మెక్కలను తెప్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ కరుణాదేవి ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు గ్రామీణ శ్రామికులు పాల్గొన్నారు.